WLC15-1-3-TE

# దేవుడున్నాడా?  దేవుడున్నాడు అనుటకు రుజువులు - కార్యక్రమం 3

**అనౌన్సర్:** ఈరోజు జాస్ ఆంకర్ బర్గ్ షోలో "దేవుడున్నాడా?" ఐదుగురు అమెరికానుకలలో ఒకరు తాము నాస్తికులమని, సర్వ సందేహులమని, లేక దేనికి చెందని వారమని ఇప్పుడు చెప్పుకుంటున్నారు.  దేవుడు ఉన్నాడనేందుకు ఐదు మంచి కారణాలను ప్రజలకు చెప్పమని నేను, డా. విలియం లైస్ క్రైగ్ ను అడుగుతున్నాను.  డా.  విలియం లేస్ క్రైగ్, ఈ ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రముఖ యూనివర్సిటీలలో సుప్రసిద్ధులైన పలువురు నాస్తిక పండితులతో లోతుగా చర్చలు జరిపారు. డా. క్రైగ్ ఇంగ్లాండులోని బిర్మింఘాం విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రములో Ph.D పట్టాను, మునిచ్ విశ్వవిద్యాలయంలో వేదాంతవిద్యలో డాక్టరు పట్టాను పొందిన వ్యక్తి.   డా. క్రైగ్ 30 కి పైగా పుస్తకాలను, వందకు మించిన వేదాంత పరమైన వ్యాసాలను రచించి, సంపాదకత్వం నిర్వహించారు. Reasonable Faith మరియు On Guard అనే పుస్తకాలు ప్రజాదరణ పొందాయి.

**అనౌన్సర్:** దేవుడున్నాడని నెందుకు జగత్తు ప్రారంభం ఎందుకు బల మైన సాక్ష్యాధారగా ఉన్నదని నేడు పరిశీలించ బోతున్నాము.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** ఇదికేవలం రూపొందించబడినటువంటి వాదం ఉనికిలో వచ్చిన ప్రతి దేనికి ఒక కారణముంటుందనేది మొదటి సిద్ధాతం. రెండవది జగత్తు ఉనికిలోకి రావడం ఆరెండు సిద్ధాంతాల లోంచి జగత్తు కు ఒక కారణమున్నడనే మూడవ  సిద్ధాంతం వెనుకనే వస్తున్నది .

అనౌన్సర్: ఈ వాదానికి బలమైన తత్వజ్ఞానం మరియు సైన్సు పరమైన ఆదరణ ఎందుకు లభించింది?\ఈ వాదం దేవుడు ఉన్నాడనే నిర్ణయానికి ఎందుకు దారితీస్తున్నది ఈ John Ankerberg Show ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాం .

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. నా పేరు John Ankerberg నేడు మాతో కలసినందుకు Thanks. నేటి మన అతిథి వేదాంతి Dr. William Lane Craig, పశ్చిమ దేశాల లోని సుప్రసిద్ధ ఫిలాసఫర్ లలో Dr. Craigకూడా ఒకరని, ఈయన ఉన్నత ప్రతి భాను బట్టి మిగతా హిలస్ఫర్లు అందరూ పరిగణిస్తున్నారు.

దీన్ని గురించి మీరు కొంచెం లోతుగా ఆలోచించండి ఈయన ప్రసంగాన్ని మీరు ఈ రోజు వినబోతున్నారు. నేటి కార్యక్రమంలో పరిశీలించబోతున్న ప్రశ్న " దేవుడున్నాడనేందుకు ఏవైనా సాక్ష్యాధారాలున్నాయా? ఈ జగత్తు ఉనికిలో ఉండటమే దానిని సృష్టించిన దేవుడు ఉన్నాడనేందుకు బలమైన సాక్ష్యాధారమని Dr. Craig నమ్ముతున్నాడు.

చూడండి, ప్రజలారా, మీరు onlineలోకి వెళ్లి Bill Craig'sపేరును వెతికి చూసి, నక్షత్ర మండల వాదాన్ని పరిశీలించినట్లయితే, ఈ రోజు మనం చర్చించ బోతున్న అంశం యొక్క ఆధునిక రూపాన్ని గురించి అతడు తన పుస్తకం *The Kalam Cosmological Argument* in 1979లో రాసిన సంగతిని గమనించగలుగుతారు. Boston Universityలోని మునుపటి ప్రొఫెసర్ Michael Martin, సమకాలిక వేదాంత

ఫిలాసఫిలో  Dr. Craig's యొక్క ఆధునీకరించ బడిన వాదం, అత్యంత నవీన మైనద్రై, విరివిగా పండితులచే చర్చించ బడిందని రాశాడు. 19 79 లో ఇతడు ఇప్పటి వరకు జరిగినన్ని పండిత చర్చలు ఇతర ఏ వేదాంత సిద్ధాంతంగురించి కూడా ఇప్పటి వరకు జరగలేదు Dr. Craig's

మీరు కార్యక్రమానికి వచ్చినందుకు సంతోషం.

ప్రజలారా! దేవుడున్నాడని నిరూపించే అద్భుత మైన విదియోలోని కొన్ని భాగాలను ఇప్పుడు మీకు చూపించి, నేటి మన కార్యక్రమాన్ని ప్రారంభించాలని నేను ఆశిస్తున్నాను. ఈ విడియో క్లిప్ Dr. Craigయొక్క సొంత సంస్థ reasonablefaith.org,లో రూపొందించ బడింది. దీన్ని చూడండి.

అనౌన్సర్: దేవుడు ఉన్నాడా? లేక ఈ జగత్తు గత కాలంలో ఉన్నదా? లేక భవిష్యత్తులో కూడా ఉంటుందా? ఈ ప్రశ్నకు జవాబిచ్చే ఒక మార్గం జగత్తును గురించిన వాదం అని చెప్పగలము దీనిని గమనించండి.

1. ఉనికి లో ఉన్న ప్రతి దానికి ఒక కారణమున్నది.
2. జగత్తు ఉనికి ప్రారంభమైంది
3. కనుక ఈ జగత్తుకు ఒక కారణమున్నది.

మొదటి సిద్ధాంతం సత్యమేనా? పరిశీలిద్దాము . కారణం లేకుండా ఏదో ఒకటి ఉనికి లోకి వస్తుందని నమ్మడంలాగుంటుంది. కనీసం magic లో ఒక ఇంద్రజాలికుడు ఒక hat ఉంటాయి.

శూన్య స్థలం లో నుండి ఏదో ఒకటి ఉనికిలో రాగలిగితే ఇలాంటి పనికి మనం సదా ఎందుకు చూడ లేకున్నాము ? లేదు మన అను దిన అనుభవాలు, సైన్సు సాక్ష్యాధారాలు మన మొదటి వాక్యాన్నే దృవీకరిస్తున్నాయి. ఏదైనా ఒకటి ఉనికిలోకి వచ్చిందంటే దానికొక కారణముండాలి.

జగత్తు ప్రారంభమయ్యిందా ? లేక అది మొదాట్నుంచి ఉన్నదా? అనే రెండవ ఆలోచన సంగతి ఏమిటి? వాస్తిక వాదులు ఈ జగత్తు శాశ్వత కాలంనుండి ఇక్కడ ఉన్నదని చెప్తున్నారు. జగత్తు మొదటి నుంచి ఉన్నది. ఇది నిత్యం .

మొదట, దేర్మోడైనమిక్స్ లోని రెండవ సూత్రాన్ని పరిశీలిద్దాము.

జగత్తులో వాడకానికి ఉపయోగపడే శక్తి మెల్లగా తగ్గిపోతున్నది. ఇదే దీన్లోని అంశం.

జగత్తు ఇక్కడ శాస్వత కాలంగా ఉన్నట్లైతే, దాన్లోని వాడకానికి ఉపయోగపడే శక్తి తగ్గిపోయి ఉండాలి. రెండవ సూత్రం జగత్తు యొక్క ప్రారంభాన్ని సూచిస్తున్నది. ఇది, సైన్సు పరిశోధనల్లో తెలిసిన అద్భుత మైన అంశాల ద్వారా మరింతగా ధృవీకరించ బడినది. 19 15 లో ఆల్బర్ట్ Einstein జనరల్ ధియరీ ఆఫ్ రిలేటివిటి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. దీనివలన మనం జగత్తు గత చరిత్రను గురించి జ్ఞానయుక్తంగా మ్లాడడానికి వీలయ్యింది. తర్వాత, Alexander Friedmann and Georgesలు Einstein సమీకరణాలను పరిశీలించి జగత్తు విస్తరిస్తున్నదని ప్రపంచానికి తెలియజేసారు.

తర్వాత 19 2 9 లో సుదూర నక్షత్రమండలాల వెలుగులోని ఎర్ర చందనాన్ని Edwin Hubble కొలిచి చూశాడు. ఈ అశాస్త్రి యమైన సాక్ష్యాధారం జగత్తు విస్తరిస్తున్నదనే అంశాన్నే కాక అనంత మైన గతంలోంచి ఒక చుక్క లోంచి అది లేచిం దనే అంశాన్ని కూడా ధ్రువికరిం చింది. దీన్ని కనుగోన్నడం గొప్ప అద్భుతం, దీన్ని మనం ఊహించడం దాదాపు

ఐతే , అందరు ప్రజలకు పరిమిత మైన జగత్తు నచ్చడం లేదు కనుక, కొద్ది కాలం గడిచిన తర్వాత ప్రత్యామ్నాయ నమూనాలు ఉనికి లోకి వచ్చాయి. ఐతే కాల పరిక్ష్యలో ఆ నమ్మునాలు వరుసగా విఫలమయ్యాయి.

ఇటీవలి కాలంలో ముగ్గురు ప్రముఖ రోదసి శాస్త్రజ్ఞులు

ArvindBorde, Alan Guth and Alexander Vilenkinలు

సారసారిగా చరిత్ర మొత్తంలో విస్తరిస్తున్న ఏ జగత్తు ఐనా గతంలో నిత్యమైనదిగా ఉండ జాలదని కచ్చితంగా నిరూపించ గలిగారు. multiverse, అనేది ఉన్నట్లయితే ఈ సూత్రం దానికి కూడా వర్తిస్తుంది.

అనగా సైంటిస్టులు ఇక మీదట గత, నిత్యమైన జగత్తు వెనుక దాక్కోవడం కుదరదు. తప్పించుకోవడం కుదరదు జగత్తు ప్రారంభపు సమస్యను వారు తప్పక ఎదుర్కోవల్సిందే. అంగీకార యోగ్యమైన ప్రతి నమూనాకు, క్రమమైన నామునావలెనే ఒక ప్రారంభం ఉండాలి.

కనుక, ఈ వాదంలోని రెండు సంగతులు వాస్తవాలుగా ఉండే అవకాశం ఉన్నది.అనగా, జగత్తు కోక కారణమున్న దనే ముగింపు కూడా అసత్యమును కోవాలి. జగత్తు తనంత తానుగా రాలేదు గనుక, దీని కారణం రోదసి, కాలాల జగత్తుకు మించిన దై ఉండాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ప్రజలారా! ఆ మొత్తం వీడియోను మీరు చూడాలనుకుంటే, Dr. Craig's website at reasonablefaith.org.లో చూడండి. , Bill. Kalam Cosmological వాదంలోని మూడు సిద్ధంతాలను మీరు మరల సంగ్రహంగా మా ప్రేక్షకులకు చెప్పి. ఈ తేలికైన వాదం దేవుడు ఉన్నాదనేందుకు ఎలా కచ్చితమైన ఆదారాలు అందిస్తుందో విదాము .ఆధారాలను అందిస్తున్నదో వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఇది కేవలం రూపోందించబడినటు వంటి వాదం , ఉనికిలోకి వచ్చిన ప్రతిదానికి ఒక కారణముంటుందనేది మొదటి సిద్ధాంతం . రెండవది జగత్తు ఉనికి లో రావడం ఈ రెండు సిద్ధంతాలలోంచి జగత్తు ఒక కారణమున్నదనేమూడవ సిద్ధాంతం వెనుకనే వస్తున్నది. ఆతర్వాత ఈ జగత్తు యొక్క కారణాన్ని

మనం విశ్లేషించగలుగుతాము. ఇప్పుడు ఈ సర్వోత్రుష్టమగు కారణంలో దాగి ఉన్న వేదాంతంపరమైన అత్యంత ప్రధానమైన లక్ష్యానలన్ని బైట పడగలవు

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను అమొదటి సూత్రాన్ని, డానికి మద్దతు నిస్తున్న కారణాలను చెప్పండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఉనికి లోకి వచ్చిన ప్రతి డానికి ఒక కారణముంటుందనే మొదటి వాదాన్ని మీరు విన్నారు. ఈ సంగతి స్పష్టంగా తెలిసి పోతూనే ఉన్నది. ఐతే, దీనికి ఆధారంగా మూడు కారణాల్నిచెప్తున్నాను. మొదటి కారణం , ఏది, శూన్యం లో నుండి వెలుపలికి రాలేదు. శూన్యంలో నుండి , శూన్యం మత్రమే వస్తుంది. ఈ జగత్తు ఇ కారణం లేకుండాశూన్యం లో నుండి వెలుపలికి వచ్చిందంటే అది మాయాజాలంకంటే మించినదై ఉండాలి. మనం మాయాజాలాన్ని నిరాకరిస్తే ఈ జగత్తు కారణం లేకుండా ఉనికిలోకి వచ్చిందనే సంగతిని కూడా నిరాకరించాలి .

కొన్ని సార్లు నాస్తిక వాదులు, " శూన్యంలోంచి పదార్థం రావడానికి quantum physicsఅనుమతిస్తున్నది. అపుడప్పుడుజరిగే హెచ్చు తగ్గుల వలన శూన్యంలో నుండి అణువులు ఉనికిలోకి వస్తాయని చెపుతున్నారు. ఐతే, ఈ సిద్దాంతం సైన్సును కావాలనే పూర్తిగా మార్చి వేసి చెపుతున్నది. పూర్తి శూన్యం కాదు పూర్తి శూన్యస్థలమనేది మాములు మనుషులు తలంచే శూన్యం కాదు. పూర్తి శూన్యస్థలమనగా మొత్తంగా ఏమి లేని స్థలమని తలంచ కూడదు .ఇది శక్తితో పొంగే సముద్రం ప్రకృతి సూత్రాల తో నియంత్రించబడుతూ తీవ్రంగా కదులు తున్న క్షేత్రం. ఇది ఏమీ లేనిది కాదు . కనుక ఈ అణువులు శూన్యం లోంచి వచ్చాయని ప్రజలు చెప్పడం తో దీనిలోని సైన్సును వారు మార్చి వేరు విధంగా చెపుతున్నా రన్నమాట. ఏమి లేదు అనే ఈ మాటకు అర్థం. సార్వత్రికంగా ఇక్కడ శూన్యం ఉన్నదని చెప్పడం అన్ని లేవని చెప్పడం కాదు. కనుక, శూన్యంలో నుండి ఈ జగత్తు ఉనికిలోకి వచ్చిన దని చెప్పితే, జగత్తు ప్రారంభమౌవ్వడానికి ముందే అక్కడ ఏదో

ఉన్నదనుకోకూడదు . అది శూన్య స్థలం కాదు. లేదు ఈ జగత్తు ఏదో ఒక దానిలోంచి ఉనికి లోకి రాలేదని ఈ పదం తెలుపుత్తున్నది. కనుక శూన్యం లోకి రావమనేది. నేను చెప్పినట్లుగా అక్షరాలా మ్యాజిక్ కంటే ఘోర మైనది. కనుక మొదటి సిద్ధంతాన్ని ధృవీకరించే మొదటి మంచి కారణం ఇది.

ఉనికి లోకి వచ్చిన ప్రతి డానికి ఒక కరనమున్నదని ధృవీకరించే రెండవ కారణం ఎలాంటి కారణం లేకుండా, శూన్యంలోం చి వస్తువులు రాగలిగి నట్లైయితే, శూన్యంలోంచి వస్తువులు రాగలిగి  నట్లయితే, నిష్కరణంగా , శూన్య స్థలంలో నుండి అన్ని రకాల వస్తువులు రావడం లేదనే ప్రశ్నకు జవాబు చెప్పడం మనకు అసాధ్య మై పోతున్నది. ఎలాంటి కారణం లేకుండా, శూన్యంలో నుండి, సైకిళ్ళు, బిరుసీసాలు, Beethoven  సంగీతం రావడం లేదెందుకని? ఈ జగత్తు మత్రమే ఎలాంటి కారణం లేకుండా, శూన్యం లోనుండి పుట్టిన దెందుకని? ఈ పనికి జగత్తుకు అనుమతి నిస్తే సమస్తనికి ఈ పని చెయ్యడానికి అనుమతినివ్వాలి.ఐతే ఇలాంటిది జరగదనేది సుస్పష్టం . ఇది అసాధ్యం.

ఇక మూడవ అనుభవంతో పరిక్షించ బడి గట్టిగా ధృవికరించ బడింది. పకృతి వాదపు శాస్త్రజ్ఞులకు ఈ సాక్ష్యాధారం తప్పకుండా నచ్చి తీరుతుంది.

మనకున్న అనుభవ జ్ఞానంతో ఉనికి లోకి వచ్చిన  ప్రతిదానికీ ఒక కారణం ఉంటుందని మనం బలంగా నమ్ముతున్నాం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది బిల్, రెండవ సిద్ధాంతాన్ని సమర్ధించే రెండు వేదాంత పరమైన ఆలోచనలు, రెండు సైన్సు పరమైన ఆలోచనలు ఉన్నాయి. జగత్తు ఉనికిలోకి రావడం రెండవ సిద్ధాంతం. రెండు వేదాంత పరమైన వాదనలను గురించి చెప్పండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: వేదాంత పరమైన మొదటి వాదం, అసలైన అనంతం ఉందట మనేది అసాధ్యమనే సిద్ధాంతం పైననే పూర్తిగా ఆధారపడి ఉన్నది. ఐతే, సాలైన అనంతమనే మాటకు అర్థమేమిటి? చూడండి, రాబోయే అనంతానికి, అసలైన అనంతానికి మధ్య వ్యత్యాసాన్ని గణిత శాస్త్రజ్ఞులు వివరంగా చెప్పారు. రాబోయే అనంతమనగా అది అనంతం పెరుగుతూ పోతుంటుంది. ఐతే ఎన్నడూ అక్కడికి చేరదు. దీనికి మారుగా, అసలైన అనంతం పూర్తి చేయబడిన అనంతం. ఇదే అసలైన అనంతం. ఇప్పటికే ఇది పరిపూరణం. గతానికి ప్రారంభమే లేకపోయినట్లైయితే, ఈ రోజుకు వెనుక నున్న కాలంలో అనంతమైన అనేక సంఘటనలు జరిగి ఉండాలి. ఐతే, అనంతమైన సంఘటనలు వివిధరకాలైన విపరీతాలకు దారితీస్తాయనే సంగతిని గణిత శాస్త్రజ్ఞులు ఎప్పుడో గుర్తించారు. ఉదాహరణకు, అనంతంలోనుండి అంతం తీసేస్తే ఎంత? దీనికి గణిత శాస్త్రం ప్రకారం అత్యంత విరుద్ధమైన సమాదానాలు వస్తాయి. అనంతం వాస్తవంకాదని, కేవలం మన మనసుల్లోని ఆలోచనని దీని వలన తెలుస్తున్నది. కనుక, గత సంఘటనలు కేవలం ఆలోచనలు కాదు గాని వాస్తవాలే అయినందున గత సంఘటనలు అనంతం అయ్యుండాలి. కనుక, జగత్తు ఉనికి ప్రారంభమయింది.

రెండవ వేదాంత పరమైన వాదం. ఒక సంఖ్యా వెనుక మరొక సంఖ్యను కలపడం ద్వారా ఒక అనంతమైన సంఖ్యను రూపొందించడం అసాధ్యమనే మాటపై ఆధారపడినది. అనంతానికి లెక్కించడం అసాధ్యమని కూడా దీన్ని కొన్ని సార్లు వివరిస్తుంటారు. ఎన్నడూ అనంతానికి లెక్కించలేము. ఎందుకంటే అనంతానికి చేరేలోపల మరోదాన్ని కలుపుతారు. ఐతే నిత్యత్వానికి లెక్కించ లేక పొతే, నిత్యత్వం నుండి క్రింది కెల లెక్కించ గలరు ఇది కూడా వెర్రి తనమే.

ఉదాహరణకు, రెండు గ్రహాలు సూర్యుని చుట్టు తిరుగుతుండగా , ఒక గ్రహం రెండింతల వేగంతో

తిరుతుతున్నది. ఎంతగా పరిభ్రమిస్తుంటే, పరిభ్రమిస్తుంటే పరిభ్రమణల సంఖ్యలో అంతగా వ్యత్యాసం

వస్తున్నది. రెంటికి ఒకటి, నాలుగుకు రెండు, ఎనిమిదికి నాలుగు. అలా ఎంత అధికంగా ప్రరిభ్రమిస్తే, అంత

అధికంగా వ్యత్యాసం పెరిగిపోయి, చివరికి అది అనంతాన్ని సమీపిస్తుంది. దీనినే తిరగ దిప్పి, ఈ గ్రహాలు నిత్య

గతంలోం చి ప్రరిభ్రమిస్తున్నాయనుకొండి . రెండిట్లో పడి ఎక్కువ సార్లు పరిభ్రమించింది? దీనికి, గణిత

శాస్రపరంగా జావాబు రెండు సమానమే - ఈ సంఖ్య అనంత మైనది ఐతే ఇది వెర్రి తనం లాగున్నది.ఎంత

ఎక్కువ పరిభ్రమిస్తే వ్యత్యాసం అంత ఎక్కువౌ తుంది. కనుక ఇవి అనంత గతం నుండి తిరుగుతున్నంత

మాత్రాన, పరిభ్రమణాలా సంఖ్య ఎలా సమానమౌతుంది.

ఇలాంటి అసంగతాలు, గతం అనంతంగా ఉండేందుకు వీలు పదదనీ , అది మితంగానే ఉండాలని మనకు తెలుపు తున్నాయి. కనుక జగత్తు ఉనికి ప్రారంభ మయ్యింది .

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది, మీరు రెండు వేదాంత పరమైన వాదాలును చెప్పారు. రెండు సైన్సు పరమైన వాదాలు ఉన్నాయన్నాను.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఔను ఇరవై య్యవ శతాబ్దాంప్రారంభమైన ప్పుడు , భౌతిక శాస్త్రంలో ఈ జగత్తు నిత్యమైన గతం కాదని, అనంత మైన గతంలో 14 బిలియస్ సంవత్సరాల క్రితం, దీనికి ఒక కచ్చితమైన ప్రారంభమున్నదనే, నాటకీయ మైన, దృవీకరణ సైన్సు పరంగా శాస్త్రజ్ఞులకు తెలియ వచ్చింది.

మొదటి సైన్సు పరమైన దృవీకరణ జగత్తు యొక్క విస్తరణ లోనుండి మనకు లభించిందనవచ్చు.

తాను కొత్తగా కనుగొన్న ఆకర్షణ శక్తి సిద్ధాంతాన్ని Albert Einstein అన్వయించిన పుడు. అనగా the General Theory of Relativity, 1917 లో మొత్తంగా జగత్తుకు అన్వయించి నపుడు దాన్ని ప్రజలు ఎక్కువగా అంగీకరించలేదు. జగత్తు కదల కుండా నిత్యమైన స్థితిలో ఉండ లేదని ఈ సిద్ధాంతం నిరూపించింది. ఇది జగత్తు విస్తరణ స్థితిలో నైనా నిలిచి ఉండాలి .లేకుండా కుదించుకుని పోయే స్థితిలో నైనా ఉండాలి. ఈ ఫలితంలో ఎలావ్యవహరించలో అతడికి తెలియ లేదు. కనుక, నిత్యమైన జగత్తును నిలిపేందుకు తన సమీకరణాలను అనిస్చియత తోటి చెప్పాడు.

సరే, 19 20 దశకంలో, Einsteinసమీకరణాలను ముఖ పిలుప తోటి తీసుకుని, రష్యా గణిత శాస్త్రజ్ఞుడు Alexander Friedmann, బెల్జియం ఖగోళ శాస్త్రజ్ఞుడు Georges Lemaitre

పరిమితమైన గతంలో ఏదో ఒక కాలంలో ప్రారంభమైన జగత్తు ఇప్పుడు విస్తరిస్తూ ఉన్నదనీ, వేరు వేరు తమ నమూనాల ద్వారా చూపించగలి గారు. ఈ నమూనాలు జగత్తు ప్రారం భాన్ని తెలిపే big bang సిద్ధాంతాంగా ఆతర్వాత చెప్పబడినాయి.

big bang సిద్ధాంతంలోని ప్రత్యేకత ఏమిటనగా ఈ సిద్ధాంతం ఆధారం లేకుండా చెపుతున్న ప్రారంభం, ఈ జగత్తు యొక్క ప్రారంభాన్ని తెలియ జేస్తున్నది. సమస్త పదార్ధం శక్తి ఆ సమయంలో ఆరంభమవటమే కాకుండా, ప్రకృతి రోదసి, కాలాలు కూడా ఆసమయంలో అక్కడ ప్రారంభమయ్యాయి. కనుక ప్రకృతి పరంగా రోధసినీ, పదార్థాన్ని, శక్తినీ, కాలాన్నీ అంతకుమించి వెనుకకు పొడిగించడమనేది పూర్తిగా అసాధ్యం. ఇది జగత్తు యొక్క పరిపూర్ణ మైన ప్రారంభం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఈ అంశాన్ని వివరించేందుకు balloon కు సంభందించిన ఉదాహరణను మీరు చెప్పారు.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఈ నమునాను మనం అపార్ధం చేసుకోకుండా ఉండటం చాలా ముఖ్యం మాములు మనుష్యులు తలంచే దానికన్నా ఇది చాలా తీవ్రంగా ఉంటుంది. ఈ నమూనా మన జగత్తు మొదటి నుంచి ఉన్న శూన్యస్థలంలోకి విస్తరించడాన్ని గురించి మనకు వివరించడం లేదు. ఈ నమూనా దానికంటే మరింత తీవ్రమైన నమూనా నిజానికి ఈ నమూనా రోదసి విస్తరించడాన్ని గురించే వివరిస్తున్నది. దీనిని గ్రహించా లంటే, ఉపరితలంపై పలు బటన్లు అతికించబడిన బెలూన్ ఊహిమ్ముచుకోండి. ఇప్పుడీ బటన్లు, బెలూన్ ఉపరితలంపై కదలకుండా అతుక్కున్నాయి . వాటిని గట్టిగా అతికించారు. బెలూన్లోకి గాలి ఊడే కొద్ది బెలూన్కూడా పెద్దదిగా ఎరిగి పోతున్నందున, పైని బటన్లు దూరంగా జరిగిపో తుంటాయి.

ఈ బెలూన్యొక్క ఉపరితలం, మూడు కోలా పరిమాణాల రోదసిని పోలి ఉంటుంది. నక్షత్రమండలాలు రోదసిలో కదలకుండా ఉంటాయి. ఐతే, రోదసి పెరిగి పోతున్నందుకు అవి ఒక దానికొకటి దూరంగా జరిగిపోతుంటాయి. దీనికి మనం తీవ్రమైన వివరణ నిచ్చిన ట్లైతే, విస్తరణను కాలంలో వెనక్కెళ్ళి పరిశీలిస్తే నక్షత్ర మండలాన్ని దగ్గరగా మరింత దగ్గరగా జరుగుతూ, చివరకు సమస్తం ఒకే చిన్న చుక్కలా కలసిపోయి,ఈ జగత్తు అక్షరాలా, ఉనికి లో లేని పరిస్థితి గతంలో ఉండేదని చెప్పాలి. కనుక రోదసి, కాలం శక్తి, పదార్థాలు big bang సంగటనలో ఇక్కడే ప్రారంభమయ్యాయి.

ఫిజిక్స్ ప్రయోగాలలోను, సైద్ధాంతికగాను, జగత్తుకు ఒక కచ్చితమైన ప్రారంభమున్నదని చెప్పేవాధం, దాదాపు వంద సంవత్సరాలుగా, అనేక అల్లకల్లోలాలను, వ్యతిరేకత లను ఎదిరించి. ఇప్పటి వరకు కూడా ఎంతగానో అభివృద్ధి చెందింది.

నిజానికి, 2003 వ సంవత్సరంలో ముగ్గురు ప్రధాన కాస్మలజిస్టులు ArvindBorde, Alan Guth, and Alexander Vilenkin, cosmic విస్తరణ స్థితిలో ఉన్న జగత్తు గతంలో నిత్యమైనది గా ఉండ జాలదని, అనంత మైన గతంలో దానికి ఎప్పుడో ఒకప్పుడు కచ్చితమైన ప్రారంభం ఉండితీరాలని వారు వివరించారు. Borde-Guth-Vilenkinసిద్ధాంతం ప్రకారం రోదసి కాలాన్ని గత అనంతానికి పొడిగించాడ మనేది వీలుపడదు గాని అది ఒక సరిహద్దులో ముగిసిపోవాలి. ఆ సరిహద్దు అనేది జగత్తు యొక్క ప్రారంభమైనటైతే, జగత్తు ప్రారంభామైనదనే చెప్పాలి. సమస్తాన్ని కనుగొన వలసిన సిద్ధాంతం భోదిస్తున్న అంశం ప్రకారం ఆ సరిహద్దుకు అటువైపున ఏదో ఒకటి నిజంగా ఉన్నట్లయితే, అదే జగత్తు యొక్క ప్రారంభమని Vilenkin తెలియ జేస్తున్నాడు. అనంత మైన గతంలో జగత్తు నిలిచి ఉందట మనేది ఎన్నడూ జరగని సంగతి.

కనుక Vilenkinనిర్మొహమాటంగా దీనిని గురించి వివరించాడు. అతడు, " తెలివిగల వ్యక్తిని బలమైన వాదం తోటి మనం ఒప్పించడం వీలవుతుంది. తెలివిలేని వ్యక్తి ని కూడా సాక్ష్యాధారాలను చూపించి మనం ఒప్పించడం వీలవుతుందన్నాడు . సాక్ష్యాధారం లభించింది గనుక, జగత్తుకు నిత్యమైన గత మున్న దనే మాట వెనుక శాస్త్రజ్ఞులికపైన దేక్కోవడం వీలుపడదు. వారు తప్పించు కాలేరు.జగత్తు ప్రారంభపు సమస్యను వారు ఎదుర్కొని తీరవలసిందే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఔను మీరేమని చెప్పుతున్నారంటే. తమ మాటను వ్యతిరేకించే వివిధ రకాల సిద్ధాంతాలను మాములు మనిషి అలకిస్తున్నాడు. కచ్చితమైన ప్రారంభమున్నదనేవాదం వందేళ్ళుగా నిలిచి ఉన్నది. ఈ ప్రతిపాదనలన్ని విఫలమవడం జగత్తుకు ఒక ప్రారంభమున్నదని కచ్చితంగా తెలుపుతున్నది.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** ఇది వాస్తవం. ఇరవైయ్యవ శతాబ్దపు జగత్ ప్రారంభ చరిత్రను, జగత్తుకోక కచ్చిత మైన ప్రారంభమున్నదనే సిద్ధంతాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించి విఫలమైన సిద్ధాంతాలని చెప్పవచ్చు .

నిశ్చల స్థీతి నమూనాలు, శూన్య స్థీతి కదలికల నమూనాలు , ఉరేనమునాలు, దారపు నమూనాలు. పలుమార్లు ఈ సిద్దాంత వాదులు కచ్చితమైన ప్రారంభాన్ని తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాలలో ఏ ఒక్కటి కూడా శాస్త్రజ్ఞుల దృక్పథంలో ప్రారంభం తో ఉన్న నమూనాలు కనాదినంత యుక్తంగా మిగతావీ ఏవి కూడా కన పడ లేదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను ఇది ముఖ్యమైనది. సైన్సు పరమైన రెండవ వాదం జగత్తుకు సంబంధించిన thermodynamics దీన్ని వరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఔను సైన్సు పరమైన దృవీకరణ ఒక్కటి చాలా దన్నట్టుగా thermodynamics సూత్రాలలో మనకు రెండవ దృవీకరణ కూడా లభిస్తున్నది. ముసి వేయబడి ఉన్న system, అనగా శక్తి దానిలోకి సరఫరా చేయబడ కుండా, అది శక్తి ని పొంద కుండా ఉన్నట్లయితే, దానిలో ఉన్న శక్తి పూర్తిగా ఖర్చై పోగానే అది ఆగిపోతుందని thermodynamics సూత్రాలు చెపుతున్నాయి. నాస్తిక వాదం ప్రకారం, ఈ జగత్తు ముతపడి ఉన్న బ్రహ్మాండమైన గ్రహం, ఎందుకంటే దానిలోకి బైటనుండి ఏది శక్తిని పంపించడం, లేదు. దీనిలోకి అర్ధం ఏమిటంటే కొంతకాలం తరవాత, ఈ జగత్తు ఏదో ఒక రకమైన ఉష్ణపు మరణ స్థితిలోకి తప్పకుండా ప్రవేశంచ వలసి వస్తుంది. సరే, ఇలాంటి కాల సమయంలో జరిగే తట్లయితే,లోకం అనంత కాలంలో ఉనికిలో ఉన్నట్లయితే, ఇలాంటిది ఇంత వరకు ఎందుకు సంభావించ లేదు? జగత్తు ఇప్పుడు చీకటిగా, పల్చగా , నిర్జీవంగా, శీతల స్థీతిలో ఉండాలి, ఐతే అలలేదు. కనుక అనంత కాలం నుండి జగత్తు ఉనికి లో లేదని ఇది తెలుపుతుంది. ప్రారంభ కాలంలో ఉంచ బడిన కొంత శక్తితో ఇది అల్పకాలం క్రితంనుండి ఉనికి లోకి వచ్చి ఇది కాలం క్రితంనుండి ఉనికి లోకివచ్చి ఇది కాలక్రమంలో విస్తరించి పోతూ అప్పటి నుండి పని చేస్తూనే ఉన్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:**    :  మంచిది, ఇప్పుడు మీ మూడవ అంశం, ముగింపును చెప్పండి.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** కనుక జగత్తు ప్రారంభం మొదలయ్యిందని, వేదాంత పరమైన వాదం, సైన్సు పరమైన దృవీకరణ, రెండవ ప్రధాన సూత్రంలో మనకు గట్టిగా భోదిస్తున్నాయి. ఈ రెండు సూత్రాలను బట్టి జగత్తు ఉనికికి ఒక కారణం ఉన్నదని మనం హేతువాదం ప్రకారం చెప్పగలము.

మరి, ఈ జగత్తు యొక్క ఉనికికి కారణం ఏమిటి?చూడండి, ఇప్పటి వరకు చెప్పిన సంగాతుల్లో అనేక అద్భుతమైన అంశాలున్నాయి. దీనికి ఎలాంటి కారణం ఉండ కూడదు. ఎమ్దుకంటే వెనక్కు మళ్లే అనంత మైన కారణాలు దీన్లో ఉండ కూడదు. కనుక జగత్తు ప్రారంభానికి ఇది ఎలాంటి కారణం లేని మొదటి కారణమై ఉండాలి. ఇది కాలాన్ని, రోధసినీ మించి పోవాలి. కనుక ఇది ప్రకృతి సిద్ధంగా ఉండ డానికి వీల్లేదు, పదార్ధానికి సంబంధం లేకుండా జగత్తును మించి పోయేలాగుండాలి ఇది సమస్త పదార్థాన్ని, శక్తిని, రోదసిన, కాలాన్ని ఉనికి లోకి తెచ్చే విధంగా, మనం ఎన్నడూ ఉహించ లేనంత బలం కలిగినదైఉండాలి.

చివరిగా, ఈ కారణం వ్యక్తి గత మైనదిగా కనపడేందుకు యుక్తమైనదై ఉండాలి. అలాకాకుంటే నిత్యము, శాశ్వతమైన కారణం నుండి ఐహిక మైన ఫలితం  రావడాన్ని మీరు ఎలా వివరించ గలుగుతారు? ఈ కారణం వ్యక్తిగతం కాని యాంత్రిక మైన నిభందన ఐతే , కారణం ఇవ్వబడిన తరవాత, దానిఫలితం కూడా ఇవ్వబడాలి ఉదాహరణకు, నిరుగడ్డ కట్టు తున్న దంటే డానికి కారణం ఉష్ణోగ్రత సున్నా డిగ్రీసెల్సియస్ కు క్రింద ఉన్న దన్న మాట. అనంత కాల గతం నుండి  ఉష్ణోగ్రతసున్నకు క్రింద ఉన్నట్లయితే, అనంత కలగతం నుండి ఉన్న నీరు కూడా ఘనీభవించిన స్థితిలో ఉండాలి అల్పకాలగతం, నుండి నీరు గడ్డ కట్టుకుని పోవడమనేది, అసాధ్యమైన అంశం.

నిత్యమైన, శాశ్వితమైన కారణం నుండి ఐహిక మైన ఫలితాన్ని పొందడానికి ఉన్న ఒకే ఒక మార్గం, ఆ కారణం వ్యక్తిగత మైనగా ఉండాలి. డానికి స్వయం నిర్ణయాధి కారం ఉండాలి. కనుక పూర్వ నిర్ణయని బంధనలు లేకుండా అది కాలంలో ఒక కొత్త ఫలితాన్ని సృష్టించగలుగు తుంది. ఉదాహరణకు, నిత్యత్వ నుండి కుర్చుని ఉన్న వ్యక్తి తలచుకుంటే లేచి నిల్చో గలడు. కనుక, నిత్య కారణం నుండి ఇక్కడ ఐహిక మైన ఫలితం వెలుపలికి వస్తున్నది. కనుక మనం జగత్తు యొక్క ఉత్తమ కారణం వద్ద కేకాక, దాని సృష్టి కర్త వద్దకు కూడా తీసుకురాబడు తున్నాం.

కనుక, ఎలాంటి కారణం, ప్రారంభం, కాలం, స్థలం లేని, అత్యధిక శక్తి మంతుడైన సృష్టి కర్త ఒకడున్నాడని, అనగా దేవుడనే వాడొకడున్నాడుడని ప్రజలందరూ గట్టిగా నమ్మడానికి ఈ వాదం బలమైన ఆధారాలను మనకు అందిస్తున్నదని నేను మన స్పూర్తి గా విశ్వసిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : చూడండి. ప్రజలారా, మీరు దీన్ని గురించి ఆలోచించాలి. మీరందరూ తప్పక మా వచ్చే వారపు ప్రోగ్రాంను చూడండి. ఎందుకంటే, దేవుని ఉనికిని గురించి చర్చించి నప్పుడు వచ్చే మరొక సమస్యను గురించి వచ్చేవారం మాట్లాడతాం. అవినీతి లోని సమస్య ఇదే నేటి లోకంలో మనం చూస్తున్న ఈ అవినీతికి, భాధలకు ప్రేమామయుడైన దేవుడు ఎందుకు అనుమతి నిస్తున్నాడు? మీరందరు Dr. Craig యొక్క జావాబును వచ్చేవారం తప్క వినండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**